హైదరాబాద్ వార్త

త్యాగానికి ప్రతీక బక్రీద్

-పాతనగరంలోని చారిత్రక మక్కామసీదు,మీరాలం ఈద్గా వద్ద గట్టి పోలీస్ బందోబస్తు

మీరాలం ఈద్గాలో శాంతి భద్రతలను పర్యవేక్షించిన డిసిపిలు శ్రీనివాస్,చైతన్య కుమార్

ప్రార్ధనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

చార్మినార్,మే 28 ప్రభాతవార్త : బక్రీద్ పండుగను ముస్లింలు గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.బక్రీద్ సందర్భంగా హైదరాబాద్ పాతనగరంలో చార్మినార్ జోన్,రాజేంద్రనగర్ జోన్ పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.చారిత్రక మక్కామసీదు, మీరాలం ఈద్గాతో పాటు పాతబస్తీలోని ఈద్గాలు,మసీదులలో వేలాది మందిముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.నూతన వస్త్రాలు ధరించి ముస్లింలు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.పాతబస్తీలోని పలు ప్రాంతాలలో మేకలు,గొర్రెలు అమ్మకాలు జోరుగా జరిగాయి.జిహెచ్ఎంసి,వాటర్‌వర్క్స్, విద్యుత్ విభాగాల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న చారిత్రక మీరాలం ఈద్గాలో పాతబస్తీలోని తాడ్‌బన్, బహదూర్‌పుర, జహనుమా, ఇంద్రానగర్,హాసన్‌నగర్,కిషన్‌బాగ్,దూద్‌బౌలి,రనాస్‌పుర,కాలాఫత్తర్,బిలాల్‌నగర్,నవాబ్ సాహెబ్‌కుంట,తీగలకుంట,అన్సారీరోడ్డు,బికె కాలనీ, మిశ్రీగంజ్,మదీనా కాలనీతో పాటు పలు బస్తీలకు చెందిన వేలాది మంది ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్‌తో పాటు మాజీ ఎంఐఎం కార్పొరేటర్లు పాల్గొన్నారు.మక్కామసీదు కతీబ్ మహ్మద్ రిజ్వాన్ ఖురేషీ ఈద్గాలో ప్రార్ధనలు చేయించారు.రాజేంద్రనగర్ జోన్ డిసిపి శ్రీనివాస్,సిసిఎస్ డిసిపి చైతన్య కుమార్ పాటు పలువురు పోలీస్ అధికారులు మీరాలం ఈద్గాలో శాంతి భద్రతలను పర్యవేక్షించారు.రాజేంద్రనగర్ జోన్ అడిషనల్ డిసిపి కె.ఎస్.రావు,ఫలక్‌నుమా ఏసిపి ఎంఎ మాజిద్,కాలాఫత్తర్ సిఐ మహ్మద్ ఖలీల్ పాషా,బహదూర్‌పుర సిఐ మహ్మద్ సాకీర్‌లు బందోబస్తులో పాల్గొన్నారు.కాగా చారిత్రక మక్కామసీదులో గురువారం చార్మినార్, శాలిబండ,మొగల్‌పుర,కాజీపుర,కిల్వత్,హుస్సేనీ ఆలం,కసారట్ట,అలీజాకోట్లతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది మంది ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు.మక్కామసీదు ఇమామ్ హాఫీజ్ మహ్మద్ లతీఫ్ మక్కామసీదులో ప్రార్ధనలు చేయించారు.చార్మినార్ పోలీసులు మక్కామసీదు పరిసర ప్రాంతాలలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

ముంపు తప్పదా..?

-ప్రారంభం కాని మాన్‌సూన్ పనులు -నాలాలు, డ్రైనేజీల్లో ఎక్కడి చెత్తఅక్కడే

-మౌనంగానే మూడు కార్పొరేషన్లు -తమకేమీ పట్టనట్లుగా వ్యవహారం

-అన్ని పనులకు హైడ్రాపైనే భారం -వర్ష సూచనల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు

హైదరాబాద్, మే 28,ప్రభాతవార్త: ఈ సారి నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే ప్రవేశించి, వర్షాలు కూడా ముందుగానే దంచికొట్టే అవకాశముందంటూ వాతావరణ నిపుణలు చేస్తున్నారు. దీంతో కోర్ అర్బన్ రీజియన్ లోని ప్రజలకు వచ్చే వర్షాకాలం మునక తప్పేట్టు లేదు. ముఖ్యంగా నగరంలోని లోతట్టు, నాలా పరివాహక ప్రాంతాలు, చెరువులకు దిగువ ఉన్న ప్రాంతాల ప్రజలు ముందస్తు వర్షాల కారణంగా మునక భయటంతో బిక్కుబిక్కుమంటున్నారు. ప్రతి సంవత్సరం వేసవి కాలం మధ్యలో జీహెచ్ఎంసీ వానాకాలం కష్టాలను తగ్గించేందుకు ఏర్పాట్లు చేసి, అధికారికంగా ప్రకటించేది. కానీ ఈ సారి వర్షాకాలం సమీపించేందుకు ఇంక నెల రోజుల సమయం కూడా లేదు. కానీ ఇప్పటి వరకు కోర్ అర్బర్ రీజియన్ పరిధిలోని మూడు కార్పొరేషన్లు ఎలాంటి మాన్సూన్ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయలేదు. అలాగే డ్రైనేజీలపై జల మండలి సైతం యాక్షన్ ప్లాన్ పై దృష్టి సారించలేదు. ఈవిషయాల్లో మూడు కార్పొరేషన్లు కూడా మౌనంగానే ఉన్నాయి. ముఖ్యంగా ప్రతి వర్షాకాలానికిముందు ఎమర్జెన్సీ బృందాలు, సహాయం కోసం కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసివివరాలను ప్రజలకు తెలియచేసేది. కానీ ఈ సారి మూడు కార్పొరేషన్ల పరిధిలో కూడామాన్సూన్ యాక్షన్ ప్లాన్ పై ఎలాంటి ప్రస్తావన లేదు. ముఖ్యంగా జీహెచ్ఎంసీపరిధిలోని నాలా పూడికతీత పనుల్లో తరుచూ అక్రమాలు బయట పడటంతో ఆ బాధ్యతను సర్కారు సంవత్సరం క్రితం పూడికతీత పనుల బాధ్యతను జీహెచ్ఎంసీ నుంచి తప్పించి, హైడ్రాకు అప్పగించింది. దీంతో నాటి నుంచి జీహెచ్ఎంసీ వర్షం సంబంధిత చర్యలకు దూరంగా ఉంటుంది. దీంతో అకాల వర్షాలు కురిసినా, నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత భారీ వర్షాలు కురిసినా ప్రజలకు కష్టాలు తప్పేట్టు లేవు.చాలా ప్రాంతాల్లో వరద నీరు సక్రమంగా ప్రవహించేందుకు వీలుగా నాలాల ఆధునీకరణ, బాక్స్ డ్రెయిన్ల నిర్మాణంతో పాటు వరద నీటి కాలువలను ఆధునీకరించి నిర్మిస్తున్నారు. వీటితో పాటు ఓపెన్ డ్రెయిన్లు, రిటైనింగ్ వాల్, వంటి నిర్మాణాలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో చెరువుల మధ్య వరదనీటి కాలువలు వంటివి నిర్మిస్తున్నారు. వీటిలో చాలా వరకు పనులు మధ్య స్థాయిలో ఉండటంతో కనీసం వర్షాకాలం ప్రారంభానికి ముందే ఈ పనులు పూర్తయ్యే అవకాశాల్లేకపోవటంతో ఆయా ప్రాంతాలకు ఈ సారి మళ్లీ మునక తప్పదన్న ఆందోళన వ్యక్తమవుతుంది.

మూడు కార్పొరేషన్లు మౌనం..

గడిచిన దశాబ్దాలుగా చిన్న పాటి వర్షానికే పలు ప్రాంతాలు నీట మునుగుతున్నా, జీహెచ్ఎంసీ గుణ పాఠాలు నేర్వటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈవిషయంలో సిఎంసి, ఎంఎంసి కూడా మౌనంగానే ఉన్నాయి. గతంలో పలు ప్రాంతాల్లో చిన్న పాటి వర్షానికే పలు ప్రాంతాలు నీట మునిగి, ఇళ్లలోకి వరద నీరు చేరిన బస్తీలు మళ్లీ మునక భయటంతో వణికిపోతున్నాయి. ప్రతి వర్షాకాలం తాత్కాలిక సహాయక చర్యలు మాత్రమే చేపడుతుందని, అసలు మునకకు కారణాన్ని అన్వేషించి, శాశ్వత పరిష్కారాన్ని సమకూర్చటంలో విఫలమవుతుందని లోతట్టు ప్రాంతాల ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. వర్షాకాలం శిథిలావస్థలోనున్న పాత కాలపు భవనాలు కూలి, ప్రాణ నష్టాలు జరిగినా, వర్షాకాలాన్ని ముందే కనీసం ఇలాంటి గుర్తించే పనిని కూడా చేపట్టకపోవటం నిరక్ష్యానికి నిదర్శనమన్న వాదనలున్నాయి.

ఒకొక్కటిగా చక్కదిద్దుతున్న హైడ్రా..

గత సంవత్సరం నుంచి నాలాల్లో పూడికతీత పనులను హైడ్రాకు అప్పగించటంతో హైడ్రా ఇందుకు కావల్సిన మిషనరీ, మ్యాన్ పవర్ ను సమకూర్చుకుని పూడికతీత పనులను శాస్త్రీయంగా నిర్వహిస్తుంది.హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, ఎక్కువగా మునక, ముంపునకు గురవుతున్న ప్రాంతాల్లోని అసలు కారణాలను అన్వేషించి, నాలాలను ఆధునీకరించటంతో పాటు నాలాల్లోని పూడికను పూర్తిగా తొలగించే పనులపై స్పెషల్ ఫోకస్ చేయటంతో అమీర్ పేట మధురానగర్ వంటి ప్రాంతాలకు మునక ప్రభావం తగ్గిందని చెప్పవచ్చు. దీంతో పాటు ప్యాట్నీలో కూడా ముంపు ముపు నివారణకు హైడ్రా చర్యలు చేపట్టింది.

సిఎంసి, జోన్ కమిషనర్లు దృష్టిసారించేనా..

-కూట్‌పల్లి జోన్ ఇఇ, డీఇల కార్యాలయాల్లో ముడుపులిస్తేనే పనులు

-టెండర్లు, అభివృద్ధి పనుల్లో , భారీ అక్రమాలు..

జోన్ కార్యాలయం

కూకట్‌పల్లి జోన్‌ప్రతినిధి, మే 28ప్రభాతవార్త: కూకట్‌పల్లి జోన్ ఇంజనీరింగ్ విభాగంలోని ఇఇలు, డీఇల కార్యాలయాలు అవినీతి, అక్రమ వసూళ్ళకు నిలయంగా మారాయి. ఒక్కొక్కరూ రెండు సర్కిళ్ళలో ఇంచార్జీలుగా వ్యవహరిస్తున్న ఓ ఇద్దరు ఇంజనీరింగ్ విభాగం అధికారులుతమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి ఇక్కడ పోస్టులు దక్కించుకున్న కొందరు అధికారులు టెండర్లతోపాటు అభివృద్ధి పనుల్లో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడుతూ తమ కిందిస్థాయి అధికారులు, సిబ్బందితో వసూళ్ళ దందాకు దిగుతున్నట్లు ఆరోపణలు పెద్దఎత్తున వస్తున్నాయి. ఇంజనీరింగ్ విభాగం కార్యాలయల్లో జరుగుతున్న అవినీతి, అక్రమ వసూళ్ళపై అటు ఏసీబీ గాని ఇటు విజిలెన్స్ విభాగం దృష్టిసారించకపోవడంలో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఏసీబీ దాడుల్లో ఎస్ఇ అడ్డంగా దొరికారు. అయినా ఇంజనీరింగ్ విభాగం అధికారుల్లో ఏ మాత్రం భయం లేకుండా పోయింది. కూకట్‌పల్లి, మాదాపూర్, ఆల్విన్‌కాలనీ, మూసాపేట సర్కిళ్ళలోని ఇఇలు, డీఇలు, ఎఇల కార్యాలయాల్లో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న కొందరు అధికారులు పనికొకరేట్ రేటు కట్టి తమ అక్రమ వసూళ్ళకు పాల్పడుతూ తమ అవినీతి దందా కొనసాగిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.

సీఎంసి కమిషనర్, జెడ్సీ దృష్టిసారించేనా..
రెచ్చిపోతున్న అవినీతి తిమింగలాలు..

ఇఇలు, డీఇల కార్యాలయాల్లో కొందరు కీలక అధికారులు మామూళ్ళ దారి పట్టారు. సీఎంసి కమిషనర్, జోన్ కమిషనర్ దృష్టిసారించకపోవడంతో తమకు అడ్డే లేదన్న ధీమాతో ఏఇలతో అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారు. అసలే ఆర్థిక మాంద్యం, నిధుల కొరత, చేసిన పనులకు బిల్లులు రాక, చేసిన అప్పులు తీరక కాంట్రాక్టర్లు అవస్థలు పడుతున్నారు. కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు పర్సెంటేజీలు ఇవ్వాల్సి ఉండడంతో కాంట్రాక్టర్లు కూడా చేసేది ఏమిలేక అభివృద్ధిపనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు. దీంతో వేసిన కొన్నాళ్ళకే రోడ్లు గుంతలమయంగా మారుతున్నాయి. ఏ రోడ్లు చూసినా గతుకులతో నిండి గుంతలమయంగా మారి కంకరతో తేలియాడుతున్నాయి ఇలాంటి రోడ్లపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలను పణంగా పెట్టి ముందుకు సాగాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కొత్త రోడ్ల ఏర్పాటుతోపాటు నిర్వహణ కోసం కోట్లు ఖర్చుచేస్తున్నా ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. పనులు మంజూరు చేసే సమయంలోనే పర్సెంటేజీలను నిర్ణయిస్తున్న ఇంజనీరింగ్ విభాగంలోని కొందరు అధికారుల అవినీతి చర్యలకు అడ్డుకట్టపడడంలేదు. ఇదిలా ఉండగా ఇంజనీరింగ్ విభాగాల్లో ముడుపులు ఇస్తేనే ఫైళ్ళు ముందుకు కదులుతున్నాయి. నామ్‌కే వాస్తేగా అధికారులు తనిఖీ, మొక్కుబడి పనులతో కాంట్రాక్టర్లు రోడ్డు నిబంధనలు పూర్తిగా ఉల్లంఘిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో వేసిన తారు, సిమెంట్ రోడ్డు పనులు నాణ్యత లేకుండా ముగింపచేసి కాంట్రాక్టర్లు, అధికారులతో కుమ్మకయ్యారన్న విమర్శలు ఉన్నాయి. తారు , సిమెంట్ రోడ్లు వేసిన మూడు నాలుగు నెలలకే కంకర తేలి అధికారుల అవినీతి, కాంట్రాక్టర్ల ధన దాహం బయటపడుతోంది. ముడుపులు కింది నుంచి పై స్థాయి అధికారులకు ముడుపులు ఇవ్వాల్సి ఉండడంతో కాంట్రాక్టర్లు పెద్దగా లాభం రాదన్న ఆలోచనతో అభివృద్ధి పనుల్లో ఈ అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏడాదికో మారు కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ గుంతల రోడ్లను చోద్యం చూడాల్సిన దుస్థితి దాపురిస్తుంది. కార్యాలయాల్లో మామూళ్ళు ముట్టందే ఫైల్ ముందుకు కదలదని పలువురు ఆరోపిస్తున్నారు. ముడుపులు ఇవ్వకుంటే నెలలు గడిచినా టేబుల్‌పై రికార్డులు అలాగే ఉంటాయని, సంతకాలు మాత్రం చేయడంలేదని పలువురు పేర్కొంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో మరో వైపు బాగున్న రోడ్లమీదనే అధికారుల గ్రీన్ సిగ్నల్‌తో కొత్తగా రోడ్లు వేసి బిల్లులు రాబట్టుకుంటున్న కాంట్రాక్టర్లు కంకరతేలి గుంతలు పడిన రోడ్లవైపు కన్నెత్తి చూడడంలేదు. కూకట్‌పల్లి, మాదాపూర్, ఆల్విన్‌కాలనీ, మూసాపేట సర్కిళ్ళలో ఇంజనీరింగ్ విభాగం ఇఇలు, డీఇలు, ఏఇల కార్యాలయాల్లో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకుంటున్నా సీఎంసి, జోనల్ కమిషనర్లు దృష్టి సారించడంలేదని పలువురు పేర్కొటున్నారు.

అక్రమ రవాణా చేస్తున్న పశువులు స్వాధీనం

ఎంఎంసి సంరక్షణ కేంద్రానికి తరలింపు

పశువుల ఆరోగ్యపరిస్థితిని పరిశీలిస్తున్న వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్,మే 28, ప్రభాతవార్త: పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు మున్సిపల్ అధికారుల సహకారంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో మొత్తం 172 పశువులను స్వాధీనం చేసుకున్నారు. ఈపశువులను ఎంఎంసి పశువుల సంరక్షణ కేంద్రానికి తరలించారు. మాదన్నపేట, నాగోల్, సంతోష్‌నగర్, వనస్థలిపురం, సరూర్‌నగర్, ఎల్‌బీనగర్, బోయిన్‌పల్లి, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లో చేపట్టిన తనిఖీల్లో పలు వాహనాలను తనిఖీ చేసి అక్రమంగా తరలిస్తున్న పశు వులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పశువుల్లో 13 పశువులను గోశాలలకు తరలించగా 103 పశువులను ఫాతుల్లాగూడలోని ఎంఎంసి పశువుల సంరక్షణ కేంద్రానికి తరలించారు. ఈ 103 పశువుల్లో 3 ఆవులు, 52 ఎద్దులు, 15 గేదెలు, 33 దున్నపోతులు ఉన్నాయి. పశువుల సంరక్షణ కేంద్రానికి తరలించిన పశువులకు ఆరోగ్య పరిస్థితిని వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఆస్వస్థతకు గురైన వాటికి వెటర్నరీ ఆఫీసర్ సంజీవ్ రెడ్డి చికిత్సను అందజేశారు. అలాగే వాటిని సిబ్బంది సాయంతో అబ్జర్వేషన్‌లో ఉంచారు. వీటికి అవసరమైన మేత, నీటి వసతిని కల్పించారు

బక్రీద్ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ సుమతి

నేరెడ్ మెట్,మల్కాజిగిరి కమిషనరేట్ , మే 28,ప్రభాతవార్త : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సుమతి ఐపీఎస్ తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందని ఆమె స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో గురువారం మల్కాజిగిరి బోయినపల్లి వద్ద ఉన్న ఈద్గా, సరూర్‌నగర్ కట్ట సమీపంలోని ఈద్గాలను కమిషనర్ సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈద్గా పరిసర ప్రాంతాల్లో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భక్తుల రాకపోకలు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. పండుగకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయకరంగా వ్యవహరించాలని సూచించారు.అదేవిధంగా బక్రీద్ పండుగను సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎన్‌టిఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న జూనియర్ ఎన్టీఆర్



ప్రారంభోత్సవానికి సిద్ధమైన బాచుపల్లి ఫ్లైఓవర్ బాచుపల్లి, మియాపూర్, నిజాంపేట్ ప్రాంతాల ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గి రాకపోకలు సులభం కానున్నాయి.

టిటిడి బాలాజీ భవన్‌లో ముగిసిన వసంతోత్సవం

సెఫాబాద్, మే 28 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్‌లోని టిటిడి బాలాజీ భవన్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో వసంతోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం యజ్ఞశాల, మహా పూర్ణాహుతి, స్నపన తిరుమంజనం, కుంభ సంప్రోషణ, హారతి, ఊయ్యాల సేవ, తిరువీధి ఉత్సవం వంటి కార్యక్రమాలు ఘనంగా అద్భుతంగా అంగరంగ వైభవంగా జరిగాయి. వందలాది మంది భక్తులు ఈ కార్య క్రమంలో పాల్గొని శ్రీవారిని తరించారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన వైధిక కార్యక్రమాలన్ని అర్చకులు కృష్ణామాచార్య ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్బంగా జరిగిన తిరువీధి ఉత్సవంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారిని ఊరేగించారు. పల్లకిని మోసేందుకు భక్తులు పోటిపడ్డారు. భక్తులు రోడ్డుకు ఇరువైపుల నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి సేవలకు చేసిన కోలాటం భక్తులను విశేషంగా అకట్టుకుంది. భక్తులకు దేవాలయం సిబ్బంది తీర్థ ప్రసాదాల వితరణతోపాటు అన్న ప్రసాదను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం లోకల్ అడ్వైయిజరి కమిటి ఛైర్మన్ శంకర్‌గౌడ్, ఎఈవో యు.రమేష్ పాల్గొనగా బాలాజీ భవన్ భక్తుల సోసైటి అధ్యక్షుడు రాజు, కార్యదర్శి వాసు, టిటిటి అధికారులు శ్రీనివాస్‌మణికంఠ, లక్ష్మీపతి, ఉద్యోగులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొని సేవలు అందించారు. ఈ నెల 25వ తేదీన ప్రారంభమైన వసంతోత్సవం కార్యక్రమం గురువారంతో ముగిసింది.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి

బసవతారకం ఆసుపత్రిలో రోగులను పరామర్శిస్తున్న నారా బ్రహ్మణి

జుబ్లీహిల్స్, మే 28, ప్రభాతవార్తః దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకొని జుబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లో పలు వేడుకలను నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, పరిశోధన సంస్థలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆసుపత్రి ట్రస్టుబోర్డు సభ్యురాలు నారా బ్రహ్మణి పాల్గొని ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల విగ్రహాల వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఆరోగ్యశ్రీ, చిన్నపిల్లల వార్డులో ఉన్న రోగులను పరామర్శించి వారికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి ట్రస్టు బోర్డు సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

యువతి చేయి పట్టి లాగిన నేపాల్ యువకులు

హైదరాబాద్, మే 28 ప్రభాతవార్త ఓ యువతి పట్ల కొందరు కిరాతకులు అత్యంత అసభ్యంగా ప్రవర్తించారు. బుధవారం రాత్రి బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయం ఎదురుగా ఒంటరిగా నడుస్తూ వెళ్తున్న యువతి చేయి పట్టి లాగి ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నేపాలీ యువకులకు స్థానికులు దేహశుద్ధి చేశారు. ఈ ఘటన బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయం సమీపంలో చోటు చేసుకోవడం గమనార్హం.నేపాలీ యువకులు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయం ఎదురుగా ఒంటరిగా నడుస్తూ వెళ్తున్న ఓ యువతి చేయి పట్టి లాగి ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. దీంతో ఊహించని పరిణామంతో తీవ్ర భయాందోళనకు గురైన ఆ యువతి..ధైర్యం చేసి గట్టిగా కేకలు వేసింది. యువతి అరుపులు విన్న చుట్టుపక్కల ప్రజలు, స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. పారిపోవడానికి ప్రయత్నించిన నేపాలీల చుట్టుముట్టి నిర్బంధించారు. నడిరోడ్డుపైనే వారికి స్థానికులు దేహశుద్ధి చేశారు. అనంతరం నిందితులను అబిడ్స్ పోలీసులకు అప్పటించారు. పోలీసుల విచారణలో వీరంతా స్థానికంగా ఉండే ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పనిచేస్తున్నట్లు తేలింది. నిందితులను సునీల్, ఉమేష్, లక్ష్మణ్, పురుషోత్తం, రామ్ నేపువనేలుగా గుర్తించారు. ఈ ఐదుగురిపై కేసు నమోదు చేసిన అబిడ్స్ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.నడిరోడ్డుపై, ఆది కూడా పోలీస్ కార్యాలయం ముందే ఇలాంటి ఘటన జరగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

తెలంగాణ మీ జాగీరా?

సైఫాబాద్, మే 28 ప్రభాతవార్త: ఏపి ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను హైదరాబాద్‌కు రావద్దని వదిలి వెళ్ళిపోవాలని వ్యతిరేకించే వారందరూ నైజాం నిరంకుశ పాలకుడు కాశీం రెజ్వి వారసులేనని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరి ఆరోపించారు. తెలంగాణ ప్రాంత ప్రజలు నిజాం నిరంకుశపాలనలో అల్లాడిపోతుంటే ఎందరో మహానుభావులు కులం, మతం, ప్రాంతం అనే భేదం లేకుండా నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి విముక్తి కలిగించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రముఖ సినీ నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టిఆర్ జయంతిని పురస్కరించుకుని గురువారం ఎన్‌టిఆర్ ఘాట్‌లో, పలు ప్రాంతాల్లో ఆయన విగ్రహానికి నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రాంతం పాకిస్తానా ? లేక మీ జాగీరా? అని ఆయన ప్రశ్నించారు. దమ్ముంటే మీఇంటికి వచ్చి దాడి చేస్తాం సిద్ధమా అని హెచ్చరించారు. ఎన్టీఆర్ పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, రెండు రూపాలకే కిలో బియ్యం అందించారని, పేదలకు గృహాలు నిర్మించారని, ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని ఆయన చెప్పారు. ఎన్టీఆర్ చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారత రత్న అవార్డును ప్రకటించాలని డిమాండ్ చేశారు.

అంజనీ కుమారికి సామాజిక సేవారత్న పురస్కారం

చిక్కడపల్లి, మే 28 (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జి.పి.ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి ఉత్సవాల సందర్భంగా సి.ఎస్.సి కోర్టు సూపరింటెండెంట్, ఐక్య సాహితి వేదిక తెలంగాణ ఉమెన్ చైర్ పర్సన్ పి.వి.పి. అంజనీ కుమారి కి ఎన్టీఆర్ సామాజిక సేవారత్న" పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళామారుతి కళావేదికలో జరిగింది. కార్యక్రమానికి అతిథులుగా రంగస్థల నటులు డి. నాగేందర్, బీజేపీ రాష్ట్ర నేత వంశీ కృష్ణ , అంతర్జాతీయ గాయకుడు డాక్టర్ చింతలపూడి త్రినాథ్ రావు, జి.పి.ఆర్ట్స్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి. నాగేంద్ర రావు, జె. శ్రీనివాస నాయుడు పాల్గొన్నారు. కార్యక్రమానికి సమన్వయకర్త కె. సురేష్, కమిటీ సభ్యులు బి. రాధారావు, వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, ఎ. విశ్వనాథ్, ఎమ్.జె.కె. మూర్తి, కె. బాపిరాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిభ రాజ్ గౌడ్ శిష్యురాలు కుమారి గోపికా కృష్ణ గౌడ్ చేసిన నృత్య ప్రదర్శన సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారత మాతకు జేజేలు పేరిట నిర్వహించిన సంగీత విభావరిలో ప్రముఖ గాయనీమణులు అఖిల, ఆర్. జ్యోతి, అనూరాధ, రజని, అమృత, ఆలపించిన ఎన్టీఆర్ చిత్రాలలోని సదాబహార్ గీతాలు శ్రోతలను మంత్రముగ్ధులను చేశాయి.

టిపిసిసి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శిగా పోతుల మల్లేష్

జూబ్లీహిల్స్, మే 28, ప్రభాతవార్త:

టీపీసీసీ ఎస్సీ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా ఫిల్మ్‌నగర్‌కి చెందిన పోతుల మల్లేష్ మదాసి కురువని నియామిస్తూ రాష్ట్ర పీసీసీ ఎస్సీ విభాగ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు డిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన సమావేశంలో ఏఐసీసీ ఎస్సీ విభాగ చైర్మన్ రాజేందర్ పాల్ గౌతం నియామక పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పోతుల మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఎస్సీ ఉపకులాలను గుర్తిస్తూ తనకు రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించిందన్నారు. టీపీసీసీ ఎస్సీ సెల్ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు పాటుపడతానన్నారు. తన నియామకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ ఎస్సీ విభాగ చైర్మన్, ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణకి 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశంకి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటికి సభ్యత్వ నమోదు చేపట్టాలి : ఆనంద్ కుమార్‌గౌడ్

గన్‌ఫౌండ్రి,మే 28ప్రభాతవార్త:

నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు పరిశీలకులు గాషేక్ అబ్దుల్లా సోహిల్ నియమితులయ్యారు.ఈమేరకు నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్‌అగర్వాల్ మర్యాద పూర్వకంగా కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా షేక్ అబ్దుల్లా సోహిల్ మాట్లాడుతూనాంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కలిసి కట్టుగా బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేయాలన్నారు. నియోజకవర్గం ఇన్‌చార్జ్ సిహెచ్. ఆనంద్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకిత భావంతో పని చేయాలన్నారు.సభ్యత్వ నమోదు ప్రతి ఇంటింటికి తిరిగి చేపట్టాలని పిలుపు నిచ్చారు.ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు.

ముజీబ్‌హుస్సేనీ కలిసిన టిఎన్‌జిఓ ప్రతినిధులు

టిఎన్‌జిఓ కేంద్రసంఘం ప్రధానకార్యదర్శి డాక్టర్ ముజీబ్‌హుస్సేనీ సన్మానం చేస్తున్న దృశ్యం జిల్లా ప్రతినిధులు కె.ఆర్ రాజ్‌కుమార్

అఫ్జల్‌గంజ్,మే 28ప్రభాతవార్త: బక్రీద్ పండుగను పురస్కరించుకుని గురువారం తెలంగాణ నాన్‌గజిటెడ్‌కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ మర్యాద పూర్వకంగా కలిసి బక్రీద్‌పండుగు శుభాకాంక్షలు తెలిపి శాలువ కప్పి సన్మానించారు.కార్యక్రమంలో టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా కార్యని ర్వాహ క అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,జిల్లా ప్రతినిధులు బి.శంకర్, వైదిక్ శాస్త్రి,శ్రీధర్,ఉస్మాన్,రామకృష్ణారెడ్డి,మహ్మద్ చావుష్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

చిక్కడపల్లి మే 28 (ప్రభాతవార్త) :

తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను గురువారం చిక్కడపల్లి తో పాటు వివిధ ప్రాంతాలలో ఎన్టీఆర్ వీరాభిమాని, ప్రముఖ సంఘసేవకులు నైషధం సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.. పేదల పెన్నిధిగా, తెలుగువారి ఆరాధ్య దైవంగా ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, రాజకీయాల్లో ఆయన చూపిన విప్లవాత్మక మార్పులు ఎప్పటికీ చిరస్మరణీయమని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని మహానాయకుడికి అంజలి ఘటించారు.

3న గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటి సర్వసభ్య సమావేశం

సైఫాబాద్, మే 28 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటి సర్వసభ్య సమావేశం జూన్ 3వ తేదీన చిక్కడపల్లిలోని త్యాగరాయగానసభలో జరుగుతుందని సొసైటి అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశం కీలకమైనదని, సొసైటి సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎన్‌టిఆర్ ఆశయాలే ప్రజాసేవకు స్ఫూర్తి

అడ్డగుట్టలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడిపి నేతలు వల్లారపు శ్రీనివాస్

కెపిహెచ్‌బి కాలనీ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

మూసాపేటలో ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న తెదేపా నాయకులు

ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నవీన్‌యాదవ్.

ఎల్లారెడ్డిగూడ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి.

హరిబౌలి కోవబేలా చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దేశం నేతలు రవీంద్రాచారి, చంద్రకుమార్, శ్రీకాంత్, దుర్గేష్ తదితరులు

చాంద్రాయణగుట్ట కుమ్మరివాడిలో నందమూరి చిత్రానికి నివాళులర్పిస్తున్న టిడిపి నేతలు నాగేష్, తయ్యబా తస్లీం, యాదిలాల్ తదితరులు

టీడీపీ నగర కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ తెలుగుదేశం నేతలు

మాజీ కార్పొరేటర్, నగర టిడిపి ప్రధాన కార్యదర్శి వలుస బాల్‌రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో పేదలకు ఆహారపొట్లాల పంపిణీ చేస్తున్న దృశ్యం

మధీనగూడలోని దీప్తిశ్రీనగర్‌లో ఎమ్మెల్యే గాంధీతో కలిసి ఎన్‌టిఆర్‌కు నివాళులర్పిస్తున్న ్ని రాహుల్ తదితరులు

మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్‌లు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవ రెడ్డి,సుధాకర్ గౌడ్, యువ నాయకులు పాల్గొన్నారు.

మధురానగర్‌లో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద టీడీపీ శ్రేణులు

ఎన్టీఆర్ జయంతి సందర్భంగాఫుడ్ ప్యాకెట్లను అందిస్తున్న నందమూరి కుటుంబ సభ్యులు.

ఎన్టీఆర్‌ను పరిచయం చేసిన బ్యానర్ వారసురాలికి మహానంది పురస్కారం

చిక్కడపల్లి మే 28 (ప్రభాతవార్త) : విఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు ను చిత్ర సీమకు పరిచయం మా బ్యానర్ ఏం అర్ ఎ ప్రొడక్షన్స్ నిర్మించిన మన దేశం సినిమా లో అని ప్రఖ్యాత సినిమా నిర్మాత అనురాధా దేవి చెప్పారు. మా అమ్మ కృష్ణ వేణిని జీవి తాంతం ఆయన అభిమానించే వారని అంటూ ఆయన పేరిట అవార్డ్ అందుకోవటం సంతోషం వ్యక్తం చేశారు. గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా దీక్షితులు కళా వేదిక పై వంశీ ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో విఖ్యాత నటుడు నందమూరి తారక రామా రావు 103 వ జయంతి సందర్భంగా వంశీ ఎన్ టి ఆర్ మహానంది గ్లోబల్ అవార్డులు సాహిత్య సంగీత సినీ సేవా రంగ ప్రముఖులతో పాటు విదేశీ తెలుగు సంస్థల ప్రతినిధులకు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ ఎన్ టి ఆర్ ను తెలుగు తెరకు పరిచయం చేసిన కృష్ణ వేణి కుమార్తె అనురాధ ను సత్కరించటం అపురూపం అన్నారు. అవార్డ్ గ్రహీతలలో ఒకరైన ప్రఖ్యాత సినీ జర్నలిస్ట్ భగీరథ మాట్లాడుతూ తాను శక పురుషుడు తారక రాముడు గ్రంథం యెన్ టి ఆర్ శత జయంతి సందర్భం గా రాశాను అని తెలిపారు కృష్ణ వేణి జీవితం గురించి మీర్జాపురం రాణి కృష్ణ వేణి రాశాను అని తన తొలి

వంశీ ఎన్ టి ఆర్ మహానంది గ్లోబల్ అవార్డును ప్రఖ్యాత సినిమా నిర్మాత అనూరాధ దేవికి ప్రధానం చేసిన దృశ్యం

రచన మానవత కవిత సంపుటిని మహా కవి శ్రీ శ్రీ ఆవిష్కరించారనీ గుర్తు చేసుకున్నారు స్వాగతం పలికిన వంశీ రామరాజు ఏభై ఐదు సంవత్సరాల క్రితం నటుడు శోభన బాబు ప్రారంభించిన వంశీ సంస్థ ఎన్నో కార్యక్రమాలు చేశాము అని యెన్ టి ఆర్ కు ఏ యెన్ ఆర్ కు ఒకే సారి డాక్టరేట్ ప్రదానం చేసిన సందర్భం లో వారిని ఒకే వేదిక పై రవీంద్ర భారతి లో ఒకే గజ మాల తో సన్మానం చేసిన విశేషాలు తెలిపారు సుంకర పల్లి శైలజ సుధా మయి పర్యవేక్షణ చేసిన కార్యక్రమంలో బాల కామేశ్వర రావు రామ కృష్ణ లలిత మధుర వీణ తదితరులు యెన్ టి ఆర్ సినిమాలలోని పాటలు మధురం గా ఆలపించారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పారదర్శకంగా ఉండాలి : మేకల సారంగపాణి

సికింద్రాబాద్, మే 28 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం చేపట్టినటువంటి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి అవకతవకలు లేకుండా అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే మేకల సారంగపాణి అన్నారు. బీజేపీ పార్టీ నేతలతో సికింద్రాబాద్ నియోజకవర్గం చిలుకల గూడా డివిజన్ బ్రాహ్మణబస్తీలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ డూప్లికేట్ ఓట్లను తొలగించడంలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, చనిపోయిన వారిని గుర్తించి వాటిని తొలగించాలని అన్నారు. అధికారులు అర్హులైన వారికి ఓటర్ జాబితాలో అవకాశం కల్పించాలని మేకల సారంగపాణి కోరారు. అధికారులు నిర్లక్ష్యం వహించకుండా అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఎప్పటికప్పుడు సమన్వయము పరచుకుంటూ ఓటర్ సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అందరికీ అవగాహన కల్పిస్తూ అర్హుల అందరికి ఓటు హక్కు కల్పించాలని, రెండు చోట్ల ఓట్లు గుర్తించి అలాగే మరణించిన వారిని గుర్తించి జాబితా నుండి తొలగించాలని సారంగపాణి అన్నారు. భారతీయ జనతాపార్టీ



సమావేశంలో పాల్గొన్న నేతలు

బీఎల్ఏలు ప్రజలందరికీ, అధికారులకు అందుబాటులో ఉంటారని అలాగే నియోజకవర్గం, డివిజన్ స్థాయిలో బీజేపీ నాయకులందరూ అందుబాటులో ఉంటారని ఇప్పటికే వారికి అనేకసార్లు శిక్షణ ఇవ్వడం జరిగిందని, అధికారులతో కూడా సంప్రదింపులు జరిపామని మేకల సారంగపాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కనకట్ల హరి, కందటి నాగేశ్వర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ప్రభు గుప్తా అజయ్ నాయుడు, ప్రకాష్ గౌడ్, శారద మల్లేష్, అంబల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, నాగపురి శ్యామ్, ముఠా గణేష్, డివిజన్ అధ్యక్షులు ఇవి నరేష్, ఆదర్శ ముదిరాజ్, ఉపేందర్ యాదవ్, సాయి ప్రసాద్ గౌడ్, హంసరాజ్, రాజు ముదిరాజ్, నాగరాజ్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

గోలకొండ పరిశోధనా గ్రంథం ఆవిష్కరణ

హైదరాబాద్,మే 28,ప్రభాతవార్త:

తెలంగాణ అస్తిత్వాన్ని, భాషా సంస్కృతులను చాటి చెప్పడంలో గోలకొండ పత్రిక పోషించిన పాత్ర అద్వితీయమైనదని పలువురు ప్రముఖులు కొనియాడారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సురవరం ప్రతాపరెడ్డి జయంతి సందర్భంగా పరిశోధకుడు, సీనియర్ జర్నలిస్ట్ నుగ్గునూతుల యాకయ్య రాసిన గోలకొండ పత్రిక – సాహిత్య సాంస్కృతిక చైతన్యం అనే పీహెచ్‌డీ పరిశోధనా గ్రంథ ఆవిష్కరణ సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సురవరం ప్రతాపరెడ్డి ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ రామచంద్రమూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమం, నాటి సామాజిక పరిస్థితులు, పత్రికా సంపాదకీయాల విశిష్టతపై వక్తలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఒక జర్నలిస్టుగా యాకయ్య గ్రామీణ వాతావరణం నుంచి వచ్చి క్షేత్రస్థాయిలో ఎంతో కష్టపడి ఈ విలువైన పరిశోధన చేయడం శుభపరిణామన్నారు. పత్రికా ప్రమాణాలు, నైతిక విలువలను పాటిస్తూ సురవరం ప్రతాపరెడ్డి నాటి సమాజానికి దిశానిర్దేశం చేశారని ఆయన గుర్తుచేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. మరుగున పడిపోతున్న తెలంగాణ సాహితీ చరిత్రను ఈ పరిశోధన ద్వారా మళ్లీ



గోలకొండ గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న కోదండరాం, రామచంద్రమూర్తి,అల్లం నారాయణ, యాకయ్య తదితరులు

రచయిత యాకయ్య వెలుగులోకి తెచ్చారని కొనియాడారు. ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ సీనియర్ ఎడిటర్ అల్లం నారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి ఒక గొప్ప గతం, వర్తమానం, భవిష్యత్తు ఉన్నాయన్నారు. నాటి ఉద్యమాల్లో గోలకొండ పత్రిక ఏ విధంగా ఉపయోగపడిందో వివరించారు. పరాయి పాలనలో తెలంగాణ తన అస్తిత్వాన్ని ఎలా కోల్పోయిందో, ఎన్టీఆర్ కాలం నాటి తెలుగు దేశంఅనే భావన తెలంగాణ అస్తిత్వానికి ఎలా గండంగా మారిందో ఆయన ప్రస్తావించారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు ప్రెస్ అకాడమీ ద్వారా సురవరం ప్రతాపరెడ్డి గారి స్ఫూర్తితో తాను నిలబడిన తీరును ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

కలసికట్టుగా పని చేద్దాం.. విజయాన్ని సాధిద్దాం : మాజీ మేయర్ బొంతు రామ్మోహన్

చిక్కడపల్లి మే 28 (ప్రభాతవార్త) : జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో అందరం కలసికట్టుగా పని పని చేసి విజయాన్ని చేకూర్చాలని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ చెప్పారు. గురువారం బాగ్ లింగంపల్లి విఎస్టి యూనియన్ కార్యాలయం లో జల మండలి యూనియన్ ఎన్నికల నేపథ్యంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు, టీజేఈయూ అధ్యక్ష అభ్యర్థి మొగుళ్ళ రాజిరెడ్డి అధ్యక్షతన టీజేఈయూ మద్దతు తెలిపిన కార్మిక సంఘాల కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ జూన్ 6 న జరిగే జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ప్రతి డివిజన్, ప్రతి సెక్షన్‌లో సమన్వయంతో ప్రచారం నిర్వహించి కార్మికుల మద్దతును కూడగట్టలని సూచించారు. జల మండలి కార్మికులు, నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా కలిసి పనిచేసి త్రిశూలం గుర్తుకు ఓటు వేసి టీజేఈయూ అధ్యక్ష అభ్యర్థి మొగుళ్ళ రాజిరెడ్డిను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యతే బలమని తెలిపారు. మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లోఉ

ప్రసంగిస్తున్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్

న్న 90 శతం జలమండలి ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించిన ఘనత తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ కె ఉందని అన్నారు. రంగారెడ్డి జిల్లా డి.సి.సి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్ర శేఖర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ అల్లి శ్రవాన్ కుమార్, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ ఈ. చంద్రశేఖర్, మేవ అధ్యక్షులు సయ్యిద్ అక్తర్ అలీ, ఏఐటీయూసీ నాయకులూ రమేష్, యూనియన్ నాయకులు బి.శంకర్ ప్రకాష్, బి.నర్సింగ్ రావు పాల్గొన్నారు.

హాఫీజ్‌పేట్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

హాఫీజ్‌పేట్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ద ృశ్యం

గచ్చిబౌలి, మే 28 ప్రభాతవార్త

త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకలను గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్‌పేట్‌లో ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా హాఫీజ్‌పేట్‌లోని నమాజ ఈదుల్ ఆజహ్ ఈద్గా దర్గా షరీఫ్ హజ్రత్ సాలార్ ఏ హౌలియాకు ముస్లింలు భారీ సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా ముతవల్లి సజ్జాద నషీన్ సుల్తాన్ ఆహ్సాన్ ఉద్ దౌలా ఆధ్వర్యంలో బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను, దాని విశిష్టతను వివరించారు. పవిత్ర ఖురాన్ బోధనలను ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతియుతంగా జీవించాలని సూచించారు. ప్రార్థనల అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐకమత్యం, సుఖసంతోషాలు నెలకొనాలని అల్లాహ్‌ను ప్రార్థించినట్లు ముస్లీం సోదరులు తెలిపారు. హైదరాబాద్ నగరం హిందు, ముస్లీంల ఐకమత్యానికి ప్రతీక అని, పండులను అందరూ కలిసి ఉత్సాహంగా నిర్వహించుకోవడం ఇక్కడి ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, స్థానిక నాయకులు హాజరై ముస్లీంలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతిభ కనపరిచిన వారికి పురస్కారాలకు దరఖాస్తులు

చిక్కడపల్లి, మే 28 (ప్రభాతవార్త) : తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాల్లోని ప్రతిభ గలవారికి ప్రము ఖ సాంస్కృతిక సంస్థ అఖిల భార త తెలుగు సాంస్కృతిక సమైఖ్య సంస్థ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. సమైఖ్య జాతీయ అధ్యక్షుడు డాక్టర్. గణగళ్ళ విజ య్ కుమార్ గురువారం డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య, వైద్యం, విధి నిర్వహణ, నృత్యం, చిత్రలేఖనం, క్రీడలు, సాహిత్యం, శాస్త్రీయ సంగీ తం (గానం, నాదస్వరం, డోలు, సాక్సోఫోన్) తదితర రంగాల్లో ప్రతి భను చాటిన వారికి అవార్డులకు అందజేయనున్నామని వివరించా రు. ప్రతిభ కనపరిచిన వారు తమ ఆధారాలకు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో ను జత చేసి సెల్ నెంబర్ : 93913 79903కు జూన్ 6వ తేదీలోగా పంపాలని కోరారు. అర్హత సాధిం చిన వారికి జూన్ 22వ తేదీన అవార్డులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

నకిలీ నంబరు ప్లేటుతో ఉన్న కారు స్వాధీనం

జూబ్లీహిల్స్, మే 28, ప్రభాతవార్త:

నకిలీ నంబర్ ప్లేట్‌తో ప్రయాణిస్తున్న ఒక వాహనదారుడిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో బక్రీద్ పండుగ ఏర్పాట్ల సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా జహీరానగర్ ఓపెన్ గ్రౌండ్‌లో పార్క్ చేసిన వాహనాలను తొలగిస్తుండగా ఏపీ37ఏఆర్ 9099 నంబర్ కలిగిన మారుతి స్విఫ్ట్ కారుకు సంబంధించిన యజమానిని సంప్రదించగా, ఖమ్మంకు చెందిన మండల జశ్వంత్ స్పందించాడు. అయితే తన వాహనం ప్రస్తుతం తన దగ్గరే ఉందని, అదే నంబర్‌తో మరో వాహనం తిరుగుతోందని అనుమానం వ్యక్తం చేస్తూ ఫోటోను పంపించాడు.దీంతో పోలీసులు స్థానికంగా విచారణ చేపట్టగా, జహీరానగర్‌కు చెందిన ఇమ్రాన్ గౌరీ అనే వ్యక్తి ఆ కారును తరచూ అక్కడ పార్క్ చేస్తున్నట్లు గుర్తించారు. విచారణలో అసలు వాహనం నంబర్ పీబీ03ఎన్4993 కాగా, దానిపై నకిలీగా ఏపీ37ఏఆర్9099 నంబర్ ప్లేట్ అమర్చినట్లు గుర్తించారు. నకిలీ నంబర్ ప్లేట్‌తో వాహనాన్ని నడిపినందుకు ట్రాఫిక్ పోలీసులు శాంతిభద్రతల విభాగ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై జి. సంధ్యారాణి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మానసిక వికలాంగురాలైన మహిళను అప్పగించిన పోలీసులు

గోషామహల్,మే28ప్రభాతవార్త: గోషామహల్ పోలీసులు అత్యంత అప్రమత్తంతోవ్యవహరించి,సమాచారం అందుకున్న కొద్ది గంటలోనే ఒక మానసికస్థితి సరిగా లేని ఓ మహిళాను రక్షించి,కుటుంబసభ్యులకుఅప్పగించారు.ఇన్‌స్పెక్టర్ బి.శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం…ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తి గ్రామానికి చెందిన పద్మ(45),గత ఐదు రోజుల క్రితం ఇంటి నుంచి చెప్పపెట్టకుండా బయటకువెళ్లి పో యింది.కుటుంబసభ్యులు పలుచోట్ల,బందువులకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు.చివరకువనపర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కాగా ఈనెల 27వ తేదీన రాత్రి 10గంటల సమయంలో మతిస్థిమితం లేని మహిళా తిరుగుతుందని పోలీసులకు సమాచారం అందించారు.నైట్ డ్యూటి పెట్రోలింగ్ డ్యూటలో ఉన్న కానిస్టేబుళ్లు శంభులింగం,ఠాకూర్ ఆశిష్‌సింగ్‌లు నగర్‌ఖానా ప్రాంతంలో ఉన్న తిరుగుతున్న మహిళాను గోషామహల్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు.ఆమెను ఎక్కడి నుంచి వచ్చావు.ఎందుకు వచ్చావు అడుగగా వనపర్తి అని చెప్పడంతో వెంటనే అక్కడి పోలీసులకు సమచారం అందించారు.అక్కడి శ్రీరంగపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో మహిళా తప్పిపోయిన కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు.వెంటనే మతిస్థిమితం మహిళా,కుమారుడికి అక్కడి పోలీసులు సమాచారం అందించారు.పోలీసులు చాకచాక్యంగా వ్యవహరించి తప్పిపోయిన మానసిక స్థితి సరిగా లేని పద్మనుగోషామహల్ పోలీస్‌స్టేషన్‌లో కుమారుడు బొరవెల్లి నరేందర్‌కు అప్పగించారు.సమయ స్ఫూర్తితో,పట్టు దలతో వ్యవహరించి పోలీసు కానిస్టేబుళ్లను అభినందించారు.ఈ కేసు గోషామహల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

30న జింఖానా గ్రౌండ్‌లో మా వైష్ణోదేవి జాగరణ

కంటోన్మెంట్,మే 28 ప్రభాతవార్త: మా వైష్ణోదేవి జాగరణ మండల్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన రాత్రి సికింద్రాబాద్‌లో బులవ అయా హై మాతానే బులయ హై వేడుకలు బారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మావిష్ణోదేవి జాగరణ మండల్ చైర్మన్ సురేందర్ జోషి,వైస్ చైర్మన్ వినోద్ పొద్దర్,అధ్యక్షులు కైలాస్ చంద్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శి బి.ఎన్.శ్రీనివాస్‌లు తెలిపారు. గురువారం జింఖానా గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 31 సంవత్సరాల నుంచి ప్రతి యేటా తమ సంస్థ సొంత నిధులతో మావిష్ణోదేవి జాగరణ వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. సనాతన ధర్మాన్ని భావి తరాలకు చాటి చెప్పే విధంగా హిందూ సాంస్కృతి సాంప్రదాయాలతో అమ్మ ఆశీస్సులతో వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. కులమతాలకు అతీతంగా దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 30న రాత్రి 8.30 ప్రారంభం అవుతుందన్నారు. ఈ వేడుకలకు వచ్చే భక్తులకు జమ్మూ కాశ్మీర్‌లోని మా వైష్ణోదేవి ఆలయం నుంచి తెచ్చిన ప్రసాదంతో పాటు వైష్ణోదేవి ప్రతిమ ఉన్న నాణెన్ని భక్తులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ జాగరణకు వచ్చే భక్తులకు ఉచిత ప్రవేశం ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండాన్రపత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.కార్యక్రమంలో ప్రతినిధులు సంజయ్ అగర్వాల్,సందీప్ సింగ్ పాల్గొన్నారు.

ఎల్ఓసీని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

ఎల్ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

అడ్డగుట్ట,మే 28 ప్రభాతవార్త: కార్పోరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి వచ్చే ఎల్ఓసీని సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. 3వ వార్డు అన్నా నగర్‌కు చెందిన యాదమ్మకు 2.50 లక్షలు,హిమయత్ సాగర్,శంకరం ప్రాంతానికి చెందిన వేణుగోపాల్‌కు 2.50 ఎల్ఓసీలను గురువారం తుకారాంగేట్‌లోని ఎమ్మెల్యే నివాసంలో వారికి అందజేశారు.

ఘనంగా వీర సావర్కర్ జయంతి వేడుకలు

వినాయక దామోదర్ సావర్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నిజాంపేట్, మే 28, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్యోద్యమ వీరుడు వినాయక దామోదర్ సావర్కర్ జయంతి సందర్భంగా గురువారం ప్రగతి నగర్ ఏనుగుబొమ్మల చౌరస్తాలో ఘన కార్యక్రమం నిర్వహించారు. తన కార్యాలతోనే కాకుండా రచనల ద్వారా కూడా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహనీయుడిగా సావర్కర్‌ను వక్తలు స్మరించుకున్నారు.చాపేకర్ సోదరుల బలిదానంతో ప్రభావితమై స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి పొందిన సావర్కర్ సోదరులు తమ జీవితాలను, ఆస్తులను భరతమాత సేవకే అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, నరేంద్ర చౌదరి, విజయలక్ష్మి సుబ్బారావు, దాసి నాగరాజు, లక్ష్మీ రామారావు, సత్య కాటేపల్లి, డాక్టర్ వెంకన్న, నవీన్ చందర్, బండి చంద్రశేఖర్, రాజశేఖర రెడ్డి,ఫణి,రామనాయుడు,శ్రీనివాస్, కొండమనా యుడు, నిఖిల్, సత్యనారాయణ, ధనంజయ, సూరిబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన కూరాకుల కృష్ణ బృందం

కార్వాన్,మే28(ప్రభాతవార్త)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను జన్మదినంను పురస్కరించుకొని కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు కూరాకుల కృష్ణ బృందం మర్యాద పూర్వంగా కలసి మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలు,అపారమైన ప్రజాదరణతో, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముంగి రఘపాల్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట కృష్ణ,వెంకట్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

పేద విద్యార్థి చదువుకు రూ.25 వేల అందజేత

పేద విద్యార్థి చదువు కోసం ఆర్థిక సాయం అందజేస్తున్న తేజామై నాయుడు.

యూసుఫ్‌గూడ మే 28 ప్రభాతవార్త :

తమకు ఉన్నదాంట్లో కొంత ఇతరులకు సహాయం చేసినప్పుడే జీవితంలో నిజమైన సంతృప్తి లభిస్తుందనేదానికి నిదర్శనంగా ఓ విద్యార్థిని తన కిడ్డీ బ్యాంక్ నుంచి మరో పేద విద్యార్థి చదువు కోసం ఆర్థికసాయాన్ని అందించింది. అల్లాపూర్ డివిజన్ వివేకానందనగర్‌కు చెందిన తేజామై నాయుడు తన జన్మదినం సందర్భంగా పంచశిల కాలనీ ప్రగతి స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విశాల అనే విద్యార్థి ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న తేజామై నాయుడు విద్యార్థికి తన కిడ్డీ బ్యాంక్‌లో దాచుకున్న రూ.25 వేలను పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు లైన్స్ క్లబ్ ప్రతినిధుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా తేజామై నాయుడిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బంజారాహిల్స్ చైర్మన్ కెల్లా వెంకట్‌రావు, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, లయన్స్ క్లబ్ గౌవర్నర్ డాక్టర్ మహేందర్‌రెడ్డి, ప్రెసిడెంట్ కైలాష్, సభ్యులు కృష్ణయ్య, దామోదర్, రమేష్ నాయుడు, శ్రీలత, సౌజన్య, వాణి తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయబద్ధంగా బక్రీద్

బోయిన్‌పల్లిలో ముస్లిం మైనార్టీలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న జంపనప్రతాప్

ఎల్లమ్మబండ ఈద్గా వద్ద బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ,మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

అలియాబాద్ జలమండలిలో ఈద్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ఉద్యోగులు

బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న సురేష్ రెడ్డి

2వ వార్డులో బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న టీ.ఎన్.

బోయిన్‌పల్లిలో

కంటోన్మెంట్,మే 28 ప్రభాతవార్త: తాగ్యం,ప్రేమ సోదర బావానికి బక్రీద్ ప్రతీక అని అల్లాహ్ బశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం బోయిన్‌పల్లిలోని పలు దర్గాల్లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చోటూ,మౌలా,సులేమాన్,సాయిబాబా యాదవ్,కరన్ సింగ్, బండి శ్రీనివాస్,యాదగిరి, గణేష్,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మబండ ఈద్గా వద్ద ..

కెపిహెచ్‌బి కాలనీ, మే 28, ప్రభాతవార్త : పవిత్ర బక్రీద్ పర్వదినం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఈద్గా వద్ద గురువారం జరిగిన సామూహిక ప్రార్థనలో మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రార్థనలు చేసి ముస్లిం సోదర సోదరిమనులందరికీ బక్రీద్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గృహకల్ప మస్జిద్‌లో

జీడిమెట్ల, మే 28, ప్రభాతవార్త : మానవత్వానికి ప్రతీక బక్రీద్ అని సురేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని సూరారం కాలనీ రాజీవ్ గృహకల్ప మస్జిద్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ పర్వదినం సమాజంలో సోదరభావం, ప్రేమ, శాంతి పెంపొందించేలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక మస్జిద్ కమిటీ సభ్యులు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

పాతబస్తీలో

చాంద్రాయణగుట్ట, మే 28, ప్రభాతవార్త : త్యాగానికి ప్రతీకైన బక్రీద్ (ఈద్ అల్ అదా) పండుగను పాతబస్తీ వ్యాప్తంగా ముస్లీం సోదరులు సాంప్రదాయబద్ధంగా, భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు. ఉదయం నుండే కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులతో కలిసి సమీపంలోని మసీదులు, ఈద్గాలకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు 'ఈద్' ముబారక్ తెలుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలను పురస్కరించుకొని ప్రార్థనా స్థలాల వద్ద ప్రభుత్వ అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. భారీ సంఖ్యలో పోలీసులను మొహరించారు. పలు చోట్ల ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. ఇక సంప్రదాయం ప్రకారం మేకలు, గొర్రెలను ఖుర్బానీ ఇచ్చారు. బల్దియా అధికారులు పోలీసుల సహకారంతో జంతు వ్యర్థాల తొలగింపుకు ప్రత్యేక బృందాలను, ఫాల్థిన్ కవర్లను, వాహనాలను సమకూర్చారు. అయితే పండుగను మరో రెండు మూడు రోజులు జరుపుకొనున్నారు. పలు చోట్ల గొర్రెల, మేకల సంతలు, విక్రయాలు కొనసాగుతున్నాయి.

గన్ బజార్,ఇందిరమ్మ నగర్, రసూల్‌పుర ప్రాంతాల్లో..

అడ్డగుట్ట,మే 28 ప్రభాతవార్త: బక్రీద్‌ను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం 2వ వార్డు గన్ బజార్,ఇందిరమ్మ నగర్, రసూల్‌పుర ప్రాంతాల్లోని ముస్లిం మైనార్టీలను కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కెపిహెచ్‌బి కాలనీ, మే 28, ప్రభాతవార్త

మంత్రి శ్రీధర్ బాబుకు జ్ఞాపకం బహుకరిస్తున్న నారెడ్కో అసోసియేషన్ సభ్యులు

నారెడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ 10వ వార్షికోత్సవ వేడుకలు, వార్షిక సర్వసభ్య సమావేశం సంధ్య కన్వెన్షన్ గచ్చిబౌలిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఈ పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, సావనీర్ పుస్తకాలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, పురోగతిలో కీలక పాత్ర పోషించే రియల్ ఎస్టేట్ రంగానికి మద్దతు నిచ్చి దానిని బలోపేతం చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హైదరాబాద్‌ను రాబోయే పదేళ్లలో ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారెడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు డా. సత్యం శ్రీరంగం, నర్రా నాగేశ్వర రావు, నారెడ్కో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ పూర్వ అధ్యక్షుడు హరి బాబు, తెలంగాణ అధ్యక్షుడు కె. శ్రీధర్ రెడ్డి జనరల్ సెక్రటరీ ఆర్. వెంకటేశ్వర రావు, కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు కాళి ప్రసాద్, గోపాల కృష్ణ, ఉపాధ్యక్షుడు ఎం. ప్రేమ కుమార్, టీబీఎఫ్ అధక్షడు సి.ప్రభాకర్ రావు, నారెడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ వద్దేపల్లి రంగ రావు, వైస్ చైర్మన్ బి. లక్ష్మీ నారాయణ, అధ్యక్షుడు కోటేశ్వర రావు, సలహాదారులు, నారెడ్కో జనరల్ సెక్రటరీ కె.వి. ప్రసాద రావు, ట్రెజరర్ సిహెచ్. రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు వేళువోలు శ్రీనివాస రావు, పెద్ద ఎత్తున బిల్డర్స్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కొత్త సంజీవరెడ్డి సేవలు అమోఘం : శ్రీగణేష్

ఆర్టీసీ మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,మే 28 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీకి, ఆర్టీసీ కార్మికులకు కొత్త సంజీవరెడ్డి చేసిన సేవలు అమోగమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లో నివాసం ఉంటున్న ఆర్టీసీ హైదరాబాద్ రీజియన్ మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి ఈ నెల 20న గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం పెద్ద గోల్కొండ సంఘీగూడలో నిర్వహించిన సంతాప సభలో ఆయన పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గణేష్ దేవాలయం చైర్మన్ ప్రభాకర్ యాదవ్, కంటోన్మెంట్ కాంగ్రెస్ నేతలు బల్వంత్ రెడ్డి, గజ్వేల్ భరత్, దర్గా రవి, ఇటుక గోపిలు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా శిబిరాలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి : విజయ రెడ్డి



వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన విజయ రెడ్డి

ఖైరతాబాద్, మే 28, (ప్రభాతవార్త):

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని చింతల్ బస్తీ ప్రాంతంలో గల డా. బి.ఆర్. అంబేద్కర్ శతాబ్ది హాల్‌లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరం (జిమ్నాస్టిక్స్ యోగా)ను ఖైరతాబాద్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ విజయ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, యువత వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ క్రీడలు, యోగా వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో అవసరమన్నారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, జిమ్నాస్టిక్స్ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.ప్రస్తుత కాలంలో పిల్లలు మొబైల్ ఫోన్లు, టీవీలకు ఎక్కువ సమయం కేటాయిస్తున్న నేపథ్యంలో ఇటువంటి శిక్షణా శిబిరాలు వారిలో చురుకుదనం, ఏకాగ్రత పెంచేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. పిల్లల ప్రతిభను వెలికితీసి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని సూచించారు.ఈ శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందించాలని నిర్వాహకులకు సూచించిన విజయ రెడ్డి, సమాజంలో ఆరోగ్యవంతమైన వాతావరణం ఏర్పడేందుకు యోగా, క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిమ్నాస్టిక్స్ యోగా శిక్షకులు గోర్ల వినయ్ కుమార్, జిమ్నాస్టిక్స్ శిక్షకులు జి. బ్రహ్మానంద ప్రసాద్, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాజకీయ చైతన్యం

అడ్డగుట్ట,మే 28 ప్రభాతవార్త: ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీతోనే తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ చైతన్యం వచ్చిందని మల్కాజిగిరి పార్లమెంట్ టీడీపి అడహక్ కమిటీ మెంబర్ బి.గౌరి శంకర్ యాదవ్ తెలిపారు. మాజీ సిఎం ఎన్టీరామారావు 103 జయంతిని పురస్కరించుకొని గురువారం రెజిమెంటల్ బజార్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చా రు. కార్యక్రమంలో టీడీపి నాయకులు జ్ఞానేశ్వర్,రామ్ దేవ్, అనీల్,నర్సింగ్ రావ్,వినోద్,సాయిబాబా పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయం

పాదయాత్రలో జితేందర్‌నాథ్

అల్వాల్, మే 28 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరాయంగా పని చేయడం జరుగుతుందని మచ్చబొల్లారం మాజీ కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని పంచవటి కాలనీలో స్థానికులతో కలిసి జితేందర్‌నాథ్ పాదయాత్ర చేయడం జరిగింది. సిసి రోడ్లు మరమత్తులు, ఓపెన్ నాలాలకు సంబంధించిన సమస్యలను పరిశీలించారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు, గ్రీనరీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, సర్వేశ్ యాదవ్, కొండల్ రెడ్డి, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

రిచ్‌కిడ్స్ సెక్స్‌ట్రాప్ కేసులో జితిన్ అరెస్ట్

- నిందితులను కస్టడీ కోరుతూ పోలీసుల పిటీషన్

జూబ్లీహిల్స్, మే 28, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్ రిచ్‌కిడ్స్ సెక్స్ ట్రాప్ కేసులో నిందితుడిగా ఉన్న జితిన్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బాలికలను ట్రాప్ చేసి లైంగికంగా దాడి చేయడమే కాకుండా బెదిరింపులకు పాల్పడి డబ్బుల వసూలుకు పాల్పడిన సంఘటనలో జూబ్లీహిల్స్ పోలీసులు మొత్తం 11 మందిపై కేసులు నమోదు చేశారు. ఇందులో ఇప్పటికే తొమ్మిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో మొత్తం అయిదు కేసులు జూబ్లీహిల్స్ పోలీసులు నమోదు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న చంద్రశేఖర ఆజాద్ అలి యాస్ అర్జున్, అతని సోదరుడు రాజీవ్, పనిమనిషి సరస్వతి, కార్తిక్, ఆజాద్ తల్లి మీనాకుమారి, బంధువు ప్రశాంత్, వినీల్ చౌదరి, జితిన్, హేమంత్‌లపై కేసు నమోదు చేశారు. ఇందులో జితేందర్‌రెడ్డి అలియాస్ జితిన్‌పై ఇటీవల ఒక యువతి(16) తనను లైంగికంగా దాడి చేసి డబ్బుల వసూలుకు పాల్పడ్డాడం టూ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు జితిన్‌పై మరో పోక్సో నమోదు చేశారు. పరారీలో ఉన్న జితిన్‌ను బుధవారం రాత్రి జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ఇదిలా ఉండగా పోక్సో కేసులో ఆజాద్‌ను అయిదు రోజుల కస్టడీకి తీసుకున్నారు. మరోసారి ఆజాద్‌తోపాటు కేసు లో నిందితులుగా ఉన్న పలువురిని కస్టడికి ఇవ్వాలని జూబ్లీ హిల్స్ పోలీసులు దాఖలు చేసిన పిటీషన్‌పై ఇప్పటికే వాదనలు ముగిశాయి. తీర్పును వచ్చే నెల 1వ తేదికి వాయిదా వేశారు. ఆజాద్ వేసుకున్న బెయిల్ పిటీషన్‌పై విచారించాల్సి ఉండగా అతని సోదరుడు రాజీవ్ వేసుకున్న బెయిల్ పిటీషన్‌ను ఇప్పటికే కోర్టు కొట్టివేసింది. దాదాపు 11 మంది సభ్యుల ఈ ముఠా దాదాపు ధనికులైన 25 మంది బాలికలను ట్రాప్ చేయడంతోపాటు డబ్బుల వసూళ్లకు పాల్పడినట్లు ఇప్పటికే పోలీసులు గుర్తించి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సెక్స్‌ట్రాప్ వ్యవహారంలో పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను పట్టుకుంటామని, నిందితులను మరోసారి కస్టడీకి తీసుకొని విచారించడం వల్ల మరిన్ని వివరాలను రాబట్టే అవకాశం ఉందని జూబ్లీహిల్స్ పోలీసులు స్పష్టం చేశారు.

బహుముఖ ప్రతిభావంతుడు సురవరం ప్రతాపరెడ్డి: ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

సురవరం ప్రతాపరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

ముషీరాబాద్, మే 28, ప్రభాతవార్త: బహుభాషావేత్తగా, సాహితీవేత్తగా, చరిత్రకారుడుగా, పత్రిక సంపాదకుడుగా, గ్రంధాలయ ఉద్యమ సారధిగా తెలంగాణ ప్రజలను జాగృతం చేసిన సురవరం ప్రతాపరెడ్డి బహుముఖ ప్రతిభావంతుడని తెలంగాణ సారస్వత పరిషద్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి కొనియాడారు. గురువారం సురవరం ప్రతాపరెడ్డి 130వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్ పైనున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో నలిగిపోతున్న తెలుగు భాషా సంస్కృతులకు దిశా నిర్దేశం చేసిన ప్రజ్ఞాశాలి అయిన సురవరం ప్రతాపరెడ్డి ఆంధ్ర గ్రంధాలయ ఉద్యమానికి అధ్యక్షులుగా పనిచేశారని గుర్తు చేశారు. తెలంగాణలో కవులే లేరు అని ఆంధ్ర ప్రాంతానికి చెందిన ముడంబ వెంకట రాఘవాచార్యులు అనే కవి నిందిస్తే, దానిని సవాలుగా తీసుకున్న సురవరం ప్రతాపరెడ్డి, అవిశ్రాంతం కృషి చేసి, తెలంగాణలో గొప్ప కవులు ఉన్నారని నిరూపించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్టు కార్యదర్శి సురవరం పుష్పలతరెడ్డి, సభ్యులు సురవరం కృష్ణవర్ధన్‌రెడ్డి, సురవరం కుటుంబ సభ్యులు, రచయితలు, కవులు పాల్గొన్నారు.

హిందూ దేవుళ్లను సాక్షాత్కరింపజేసిన మహానటుడు ఎన్టీఆర్ : సిరికొండ మధుసూదనా చారి

పురస్కారాలను ప్రధానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, మే 28 (ప్రభాతవార్త) : హిందూ దేవుళ్లను తెరపై సాక్షాత్కారం చేసి ప్రేక్షకుల గుండెల్లో కొలువైన మహానటుడు నందమూరి తారక రామరావు అని తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి పేర్కొన్నారు. గురువారం పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయగానసభలోని కళావెంకటదీక్షితులు కళావేదికలో ఎన్.టి.ఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్రపై కవిసమ్మేళనం, చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మధుసూదనా చారి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తన నటనతో, ప్రజాసేవతో తెలుగువారి గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. సమాజంలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన పలువురు ప్రముఖులకు ఎన్.టి.ఆర్. స్ఫూర్తి అవార్డులను అందజేసి ఘనంగా సత్కరించారు. అవార్డు గ్రహీతలలో విజంం వెంకట నారాయణ, శ్రీలతా ధావన్, దుబ్బా భాస్కర్ రావు, డాక్టర్ బలిజేపల్లి నాగరత్నం, డాక్టర్ నన్నపురాజు విజయశ్రీ, డాక్టర్ చీదరాల చెన్నయ్య, ప్రమోద్ కుమార్, అంకూరి శివ కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సేవారత్న వడ్లకొండ వెంకట్రావు, డాక్టర్ మేడిది వెంకటేశ్వర రావు, లయన్ నిర్మలా ప్రభాకర్, అందే శ్రీనివాసులు, డాక్టర్ రాధ కుసుమ, కార్యక్రమ నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, సాంబశివ రావు, అంజలి నాట్యాలయం నిర్వాహకురాలు హంస వేణి, అలాగే పలువురు కవులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిజెపి నాయకుడితో మోసపోయిన బాధితులకు న్యాయం చేయాలి

బిజెపి నాయకుడి ఫోటోను ప్రదర్శిస్తున్న వర్ష జైస్వాల్, కరిష్మా జైస్వాల్

సైఫాబాద్, మే 28 ప్రభాతవార్త: నకిలి ఇళ్లపట్టాల పేరుతో పేద, మధ్యతరగతి ప్రజలను మోసం లక్షల రూపాయలు దండుకున్న బిజెపి నాయకుడిపై ప్రభుత్వం చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ కైరతాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు వర్ష జైస్వాల్, సామాజిక కార్యకర్త కరిష్మా జైస్వాల్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపికి చెందిన నగర నాయకుడు నారాయణగూడ విఠల్‌వాడి నివాసి బిజెపి నాయకుడు హిమాయత్‌నగర్ డివిజన్‌లోని కొ ంత మంది పేద, మధ్యతరగతి ప్రజలకు మేడ్చల్, మల్కాజ్‌గిరి, చంగిచర్ల గ్రామంలోని సర్వే నెంబరు 58లో ఇళ్ళ పట్టాలు ఇప్పిస్తానని చెప్పి లక్షలాది రూపాయలు దండుకుని నకిలి పట్టాలను పంపిణి చేశారని ఆరోపించారు. పట్టాలు అందుకున్న పేదలు సర్వే నెంబరు 58కి వెళ్ళి చూడగా ఆది ప్రభుత్వ భూమి అని తెలుకుని మోసపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు బిజెపి నాయకుడి వద్దకు వెళ్ళి అడగితే తన వెనుక చింతల రామచంద్రారెడ్డి, కేంద్ర ప్రభుత్వం ఉందని, ఎవరికైనా చెపితే చంపుతామని భేదించారని వారు ఆరోపించారు. దీంతో బాధితులు తమను ఆశ్రయించడంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని, ఈ సమస్యపై చింతల రామచంద్రారెడ్డి స్పందించాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర డిజిపి బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.

కష్టపడిన వారికి భవిష్యత్తులో గుర్తింపు

-రాబోయే ఎన్నికల్లో విజయం కోసం కలిసికట్టుగా పనిచేయాలి

-ముఖ్యనేతలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దిశానిర్దేశం

అత్తాపూర్ మే28 ,ప్రభాతవార్త : పార్టీ కోసం పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు.గురువారం మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో మైలార్‌దేవ్‌పల్లి,కాటేదాన్ డివిజన్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల పార్టీ నిలబెట్టే అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలన్నారు.పార్టీ కోసం పని చేసే ప్రతి నాయకుడికి అన్ని విధాలుగా అండగా ఉంటామని నాయకుల కృషి ఉంటేనే ఏదైనా సాధిస్తామని చిన్న పెద్ద అన్ని విభేదాలు లేకుండా కలిసికట్టుగా పని చేసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ప్రతి బూత్ లెవెల్ మెంబర్లను గుర్తించి ,బూత్ కమిటీలను వేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం పథకాలతో పాటు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు.అదేవిధంగా ఎస్ఐఆర్‌ను ప్రతి బూత్ కమిటీ సభ్యులను పకడ్బందీగా జరిగేలా చూడాలని నిజమైన ఓటర్‌కు న్యాయం జరిగేలా పని చేయాలని సూచించారు.శ్రమించిన ప్రతి నాయకుడికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా దేవరపల్లి డివిజన్ ప్రెసిడెంట్ ధనుంజయ, సరికొండ వెంకటేష్ మరియు పార్టీ సీనియర్ నాయకులు మరియు ఇతర ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సిపిఆర్ చేసి కార్మికుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్

కార్వాన్,మే 28ప్రభాతవార్త : కార్వాన్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో అసిస్టెంట్ లైన్‌మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్న రాజు నాయక్ 44 అనే కాంట్రాక్ట్ కార్మికుడు కార్వాన్,కుమ్మరవాడి హనుమాన్ దేవాలయం సమీపంలో ఒక విద్యుత్ స్తంభంపై మరమ్మతు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు హై టెన్షన్ వైర్‌ను తాకడంతో తీవ్రమైన విద్యుత్ ఘాతానికి గురై స్తంభం పై నుండి కింద పడిపోయాడు.దీనితో కార్మికుడు శ్వాస ఆగిపోయి గుండె కొట్టుకోవడం నెమ్మదించి అక్కడికక్కడే స్పృహ కోల్పోయిన సమయంలో సమీపంలోనే గస్తీ విధుల్లో ఉన్న టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ పి.సి.4938 బి.సురేష్ బాధితుడి ఛాతిపై క్రమబద్ధంగా ఒత్తిడి తీసుకురావడంతో కొద్దిసేపటికే రాజు నాయక్ గుండె స్పందన పునరుద్ధరించబడి,ఊపిరి పీల్చుకోవడం ప్రారంభించారు.కానిస్టేబుల్ సురేష్ స్థానికుల సహాయంతో బాధితుడిని తదుపరి మెరుగైన వైద్యం కొరకు అత్యవసర వాహనంలో ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం స్థిరంగా ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు ధృవీకరించారు. ఆపత్కాలంలో అసాధారణ సమయస్ఫూర్తిని,ధైర్యసాహసాలను ప్రదర్శించి ఒక మానవ ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్ బి.సురేష్ ను టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.బాలకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.సమాజరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని ఈ ఘటన నిరూపించిందని ఆయన పేర్కొన్నారు.

పండుగలు మతసామరస్యాన్ని పెంపొందిస్తాయి : ఆజంఅలీ

మలక్ పేట, మే 28, ప్రభాతవార్త:

పండుగలు మతసామరస్యాన్ని పెంపొందిస్తాయని మలక్ పేట్ నియోజకవర్గం బిఆర్ఎస్ సభ్యత నమోదు ఇంచార్జ్ అజాం ఆలీ పేర్కొన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని అజంపురాలోని బిఆర్ఎస్ కార్యాలయంలో హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనిత నాయక్, మాజీ వైస్ చైర్మన్ భూమేష్, మాజీ ఎస్ జి ఎస్ దామోదర్, మాజీ డైరెక్టర్లు తటవర్తి శ్రీనివాస రావు, నూలి శ్రీధర్ రావు, నాయకులు తేళ్ల మహేష్ కుమార్, బాబురావు తదితరులు అజాం ఆలీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడతాయని తెలిపారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని వివరించారు. మలక్ పేట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ సభ్యత నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. బిఆర్ఎస్ సభ్యత నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

మాజీ చైర్మన్ మక్సుద్ అహ్మద్ కు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు చౌకి రవికుమార్, మహ్మద్ గౌస్ తదితరులు

మలక్ పేట, మే 28, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని సెట్విన్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మక్సుద్ అహ్మద్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్, అజంపుర డివిజన్ సేవా దళ్ అధ్యక్షుడు మహ్మద్ గౌస్ తదితరులు మక్సుద్ అహ్మద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. బక్రీద్ పండుగ ప్రజల నడుమ శాంతి, సహనం సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పాల్గొన్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి: ఎమ్మెల్యే బలాల

ప్రజలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

మలక్ పేట, మే 28, ప్రభాతవార్త:

ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని మలక్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని అక్బర్ బాగ్ లోని ఉజాలేష ఈద్గాలో ప్రజలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం, దాతృత్వం, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అదే విధంగా ఎసిపిలు సుబ్బరామిరెడ్డి, వెంకట్ రెడ్డి, ఇన్ స్పెక్టర్లు చంద్ర మోహన్, సత్యనారాయణ తదితరులు ఎమ్మెల్యే అహ్మద్ బలాల కు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

భాను శ్రీ విజయంతో తొర్రూరుకు గర్వకారణం : మల్ రెడ్డి రామ్ రెడ్డి

తుర్కయంజాల్ మే 28, ప్రభాతవార్త

తుర్కయంజాల్ డివిజన్ తొర్రూరు సర్కిల్ గ్రామానికి చెందిన బచ్చిగళ్ళ భాను శ్రీ సౌత్ జోన్ లా క్రోస్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించడం గ్రామానికి, రాష్ట్రానికి గర్వకారణమని తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి అన్నారు. ఎంజేపీటీ బీసీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న భాను శ్రీ, మే 2324 తేదీల్లో తమిళనాడులోని చెన్నై లో నిర్వహించిన సౌత్ జోన్ లా క్రోస్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని తొలి బహుమతిని కైవసం చేసుకుంది. అనంతరం భాను శ్రీని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి మాట్లాడుతూ, భాను శ్రీ ప్రతిభతో తొర్రూరు గ్రామానికి మంచి గుర్తింపు తీసుకువచ్చిందన్నారు. భవిష్యత్తులో రాష్ట్రం, దేశానికి మరిన్ని బంగారు పతకాలు సాధించి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లా నుంచి ఎంపికైన ఏకైక క్రీడాకారిణిగా భాను శ్రీ నిలవడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో సోలిపురం వెంకట్రాంరెడ్డి, పన్యాల జయపాల్ రెడ్డి,వంగేటి గోపాల్ రెడ్డి, అనిల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సువర్ణ,తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

స్టీల్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలి : కోట్ల శ్రీనివాస్

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఏఎంసి వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్

సైదాబాద్, మే 28 ప్రభాతవార్త: సంతోష్‌నగర్ నుండి మలక్‌పేట వరకు చేపడుతున్న స్టీల్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. స్టీల్ బ్రిడ్జి పనులు నత్తనడకన కొనసాగడం వల్ల పాదచారులు, వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్నారని, పనులు త్వరగా పూర్తి చేసేలా ఆదేశాలు జారీ చేయాలని మంత్రిని కోరారు.



బక్రీద్ సందర్భంగా నాదర్‌గుల్ డివిజన్‌లోని అల్మాస్‌గూడ వినాయకహిల్స్ మసీదులో ప్రార్థనలు చేసిన ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి ఇంఛార్జి కేతావత్ బహుగుణ

అక్రమ ఓట్లను తొలగిద్దాం, కలిసి పని చేద్దాం : ఎన్వీఎస్ఎస్

రామంతాపూర్‌లో జరిగిన ఓటర్ల జాబితా సవరణ కార్యచరణ సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు

రామంతాపూర్, మే 28 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గంలో అక్రమ ఓట్ల తొలగింపు కోసం బిజెపి నేతలు కలిసి కట్టుగా పనిచేయాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో బిజెపి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిదిజగా పాల్గొని ప్రసంగించారు. ఓటర్ల జాబితాలో ఉన్న నకిలీ, చనిపోయిన, మరియు వేరే ప్రాంతాలకు వలస వెళ్ళిన వారి పేర్లను ఖచ్చితమైన మ్యాపింగ్ ద్వారా తొలగించాలని, ఎలక్షన్ కమిషన్ తరపున వచ్చే బూత్ లెవెల్ ఆఫీసర్లు నిర్వహించే ఇంటింటి సర్వేలో బీజేపీ బిఎల్ఓలు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల చేరికలు, సవరణలకు సంబంధించిన ఫారాలను సకాలంలో డిజిటలైజ్ చేసేలా సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలు తమకు అనుకూలంగా ఉన్న ఓటర్ల పేర్లను అక్రమంగా చేర్చే ప్రమాదం ఉందని, అలాంటి వాటిపై తక్షణమే అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పోరాడాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దులు, కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో సరైన ధృవీకరణ పత్రాలు లేని అక్రమ ఓటర్లను గుర్తించి వారిపై చర్యలు తీసుకునేలా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, ఆర్ఎస్ఎస్ సంఘ్ పెద్దలు చెన్నం రాజు, బిఎల్ఏ పోతగాని గోపాల్ గౌడ్, సీనియర్ నేత, శక్తి కేంద్రం ఇంచార్జీ గొరిగె కృష్ణ, పలువురు బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ సురక్ష అవగాహన సదస్సు

తుర్కయంజాల్, మే 28,ప్రభాతవార్త

ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డిజైన్ ఇంజాపూర్ ఆపిల్ రెవెన్యూ కాలనీలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "పోలీస్ సురక్ష" అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వనస్థలిపురం సీఐ రవి బాబు మరియు ఎస్సై రవి నాయక్ హాజరై, శాంతిభద్రతలు మరియు కాలనీవాసుల భద్రతపై కీలక సూచనలు చేశారు. వివిధ సంఘటనలపై అవగాహన నగరంలో ఇటీవల జరిగిన కొన్ని నేర సంఘటనల వివరాలను అధికారులు కాలనీవాసులకు వివరించారు. ఇటువంటి సంఘటనల వల్ల ఇళ్ల యజమానులు, నివాసితులు ఎంత తీవ్రంగా నష్టపోతున్నారో తెలియజేస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.కాలనీలో ఉండే అద్దెదారులు, పనిమనుషులు, వృద్ధుల సంరక్షకులు (నర్స్/కేర్‌టేకర్స్), సెక్యూరిటీ గార్డులు, అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌లు, డ్రైవర్లు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు మరియు వారపు వ్యాపారుల పూర్తి వివరాలను సేకరించి భద్రపరుచుకోవాలని నివాసితులకు సూచించారు.కొత్తగా ఇళ్లు నిర్మించుకుంటున్న యజమానులు తమ ఆవరణలో పనిచేస్తున్న కూలీలు మరియు కార్మికుల కదలికలపై నిశిత నిఘా ఉంచాలని కోరారు. పోలీస్ శాఖ వారు అందించిన గూగుల్ ఫారాన్ని కాలనీలోని ప్రతి ఇంటి యజమాని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మీ పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అపరిచితులు కనిపిస్తే, వెంటనే కమిటీ సభ్యులకు సమాచారం అందించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అవగాహన సదస్సులో ఆపిల్ రెవెన్యూ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులునాయిని చిన్న రెడ్డి, గౌరవ అధ్యక్షులు రమణ, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధికారి నీతా, మరియు ఇతర కమిటీ సభ్యులు, కాలనీ మహిళలు, యువకులు , పెద్ద సంఖ్యలో నివాసితులు పాల్గొన్నారు.

తాపీ మేస్త్రీల ఆత్మగౌరవం దెబ్బతీసేలా కించపరిచే ప్రచారం తగదు

-అల్మాస్‌గూడ భవన నిర్మాణ కార్మిక మేస్త్రీ సంఘం

తాపీ మేస్త్రీల ఆత్మగౌరవ సభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న భవన నిర్మాణ కార్మిక మేస్త్రీ సంఘం నాయకులు, తాపీ మేస్త్రీలు

సరూర్‌నగర్, మే 28 ప్రభాతవార్త: సెంట్రింగ్ కాంట్రాక్టర్లు రేట్లు పెంచుకోవడానికి సమ్మె చేస్తుంటే తమకు అభ్యంతరం లేదనీ అయితే భవన నిర్మాణ రంగంలో కీలక పాత్ర పోషించే తాపీ మేస్త్రీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో కించపరస్తూ ప్రచారం చేయడం సరికాదని అల్మాస్‌గూడ భవన నిర్మాణ కార్మిక మేస్త్రీ సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో అల్మాస్‌గూడలోని వైఎస్ఆర్ పార్కు వద్ద గురువారం దాదాపు 150 మంది తాపీ మేస్త్రీలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని ఓ వైపు మేధావులు పిలుపునిస్తుంటే మరో వైపు సెంట్రింగ్ కాంట్రాక్టర్లు మాత్రం కార్మికులను విడదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. గత నెల మే 16వ తేదీ నుండి సెంట్రింగ్ కాంట్రాక్టర్లు రేట్ల పెంపు కోసం పనులు బంద్ చేయించి తాపీ మేస్త్రీలను దళారులుగా చిత్రీకరిస్తూ సమ్మె చేయడం దుర్మార్గమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సమ్మెకు పిలుపునిచ్చి నాయకత్వం వహిస్తున్న గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పెట్టుబడిదారీ అహంకారంతో తాపీ మేస్త్రీలను, కార్మికులను అవమానిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.తాపీ మేస్త్రీ రేట్లు పెరిగితేనే సెంట్రింగ్ మేస్త్రీల రేట్లు పెరిగే అవకాశం ఉంటుందని వారన్నారు. భవన నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రీయే పెద్దన్న పాత్ర పోషిస్తాడనీ స్లాబ్ పడగానే సెంట్రింగ్ కార్మికులకు డబ్బులు ఇచ్చి పంపించే గొప్ప మనసు తాపీ మేస్త్రీలదని వారు స్పష్టం చేశారు. అయితే భవన నిర్మాణ కార్మిక సంఘాలను సంప్రదించకుండా ఏకపక్షంగా సమ్మెకు దిగి కార్మికుల మధ్య విభేదాలు సృష్టించి ఏం సాధిస్తారని వారు ప్రశ్నించారు. ఇటువంటి పరిస్థితుల్లో సరైన గుణపాఠం చెప్పడమే లక్ష్యంగా వచ్చే నెల జూన్ 8న నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తాపీ మేస్త్రీల ఆత్మగౌరవ సభను తలపెట్టారని వారు వెల్లడించారు. ఈ సభకు వందలాదిగా తాపీ మేస్త్రీలు, భవన నిర్మాణ కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో అల్మాస్‌గూడ భవన నిర్మాణ కార్మిక మేస్త్రీ సంఘం అధ్యక్షుడు సీతయ్య, ఉపాధ్యక్షుడు కొల్లూరి మాలకొండయ్య, ప్రధాన కార్యదర్శి పి.బాలాజీ, ప్రతినిధులు వి.రామకృష్ణ, కె.వీరరాఘవులు, జె.నరసింహ స్వామి, గడ్డం అడుగు కృష్ణ, చిట్టి నాయుడు, పలువురు సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా టిడిపి నేతల రక్తదానం

రక్తదానం చేస్తున్న టిడిపి నేత పబ్బతి శేఖర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, మే 28 ప్రభాతవార్త : మాజీ సిఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా పార్టీ నేతలు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ భవన్‌లో జరిగిన శిబిరంలో టిడిపి సీనియర్ నేత పబ్బతి శేఖర్‌రెడ్డి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా తాను రక్తదానం చేస్తున్నానని తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి నుంచి సర్టిఫికేట్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు కోట హరికృష్ణ, టిజికె మూర్తి, కుతాడి నరసింహ, సంధ్య, పోగు రాజశేఖర్, సాయి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో..

చిలుకానగర్‌లో స్వర్గీయ ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి సీనియర్ నేత డాక్టర్ అంతగల్ల అశోక్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యమ్రకంలో టిడిపి నేతలు శ్రీరామ్, మల్లేష్ యాదవ్, ఇమామ్, కృష్ణారెడ్డి బజారు హేమంత్ గౌడ్,శంకరయ్య, మధుసూధన్ రెడ్డి, రాజు, ఎల్లయ్య, శివ,కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన బక్రీద్

ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న కందికంటి శ్రీధర్‌గౌడ్

సైదాబాద్, మే 28 ప్రభాతవార్త: బక్రీద్ పండుగను చంపాపేట, సైదాబాద్, లింగోజిగూడ డివిజన్లలో ఘనంగా జరుపుకున్నారు. వివిధ పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందికంటి శ్రీధర్‌గౌడ్ డివిజన్‌లోని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఐఆర్‌పై సమగ్ర సవరణ

సమావేశంలో మాట్లాడుతున్న రంగ నర్సింహాగుప్తా

ఎల్‌బినగర్, మే 28 ప్రభాతవార్త: ఓటర్ జాబితాలో ఎటువంటి అవకతవకలు జరుగకుండా బూత్ స్థాయి కమిటి సభ్యులు అప్రమత్తంగా ఉండాలని చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ రంగ నర్సింహాగుప్తా పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు నవీన్ యాదవ్ అధ్యక్షతన ఎస్ఐఆర్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్ఏలు ప్రత్యేక శ్రద్ధతో తమ తమ బూత్‌లలో పని చేయాలని సూచించారు. అక్రమ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు, డబుల్ ఓట్లను జాగ్రత్తగా పరిశీలించి నిజమైన ఓటర్స్‌కు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు రుద్రాల శంకర్, కృష్ణ ప్రకాష్, వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మలక్ పేట జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించండి

మలక్ పేట, మే 28, ప్రభాతవార్త: మలక్ పేట్ నియోజకవర్గంలో పలు దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మలక్ పేట వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ పి కృష్ణ సూర్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు పలువురు జర్నలిస్టులతో కలిసి ఆయన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. మలక్ పేట్ లోని ప్రభుత్వ కార్యాలను పరిశీలించడానికివచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాలను వారు కలిసి తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల వినతికి మంత్రి సానుకూలంగా స్పందించారు. హౌసింగ్ సొసైటీలో సభ్యులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను ఇవ్వడానికి ప్రభుత్వం ప్రణాళికలను రూపొందిస్తుందని వివరించారు. మంత్రిని కలిసిన వారిలో నియోజకవర్గం జర్నలిస్టులు ముత్యాలు, హంసరాజ్, టికరాం, కరీం, సాగర్, దామోదర్, సర్వర్, సాయి తదితరులు ఉన్నారు.

ఘనంగా సురవరం ప్రతాప రెడ్డి వర్ధంతి

సురవరం ప్రతావ రెడ్డి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న రెడ్డి సంఘం అడ్‌హక్ కమిటి చైర్మన్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి

సైదాబాద్, మే 28 ప్రభాతవార్త: దివంగత సురవరం ప్రతాప రెడ్డి 130వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రెడ్డి సంఘం కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం అడ్‌హక్ కమిటి చైర్మన్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దివంగత సురవరం ప్రతాపరెడ్డి తెలుగు భాషాభివృద్ధికి, తెలుగు ప్రజల అభివృద్ధికి, గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొట్టం మధుసూధన్‌రెడ్డి, పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నెపల్లి లింగారెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, పిన్నింటి రణధీర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మేక సోమిరెడ్డి, నూకల పద్మారెడ్డి, లహరి రెడ్డి, స్వాతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి : ఎంపీఆర్

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డిని సత్కరిస్తున్న హనుమాన్ కాలనీ అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి తదితరులు

ఉప్పల్, మే 28 ప్రభాతవార్త : హనుమాన్ నగర్ కాలనీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం హనుమాన్ కాలనీ అధ్యక్షుడుగా ఎన్నికైన ఏనుగు మల్లారెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాలనీ నాయకులు పరమేశ్వర్‌రెడ్డిని కలిసి సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎం.పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ కాలనీలో రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ వ్యవస్థ తదితర సమస్యలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలనీ వాసులు ఐక్యంగా ఉండి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. త్వరలోనే కాలనీ లో పర్యటించి సమస్యలను తెలుసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం కాలనీ అధ్యక్షుడు కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

4న శ్రీ సత్యదేవుడి ఆలయ దుకాణాల వేలం పాట

రామంతాపూర్, మే 28 ప్రభాతవార్త :

ఇందిరానగర్‌లో సత్యనారాయణస్వామి దేవాలయంలో దుకాణాలకు వచ్చేనెల 4వ తేదిన వేలం పాట నిర్వహిస్తున్నామని ఆలయ ట్రస్టీ కోట్ల నరసింహారెడ్డి, కార్యనిర్వహణాధికారిణి విజయభారతి తెలిపారు. వేలం పాటలో పాల్గొనే దరఖాస్తుదారులు ఆలయం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈనెల 28న ఉన్న వేలం పాటను వాయిదా వేసి జూన్ 4వ తేదిని మార్చినట్లు తెలిపారు.

సీనియర్ సిటిజన్ భవనం నిర్మించాలి

డిసి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఉపేందర్‌రెడ్డి

ఎల్‌బినగర్, మే 28 ప్రభాతవార్త: సీనియర్ సిటిజన్ భవనం నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉపేందర్‌రెడ్డి నేతృత్వంలో సరూర్‌నగర్ డిసిశ్రీనివాస్, ఈఈ కార్తీక్‌లను గురువారం ఆర్‌కెపురం డివిజన్ శ్రీకృష్ణనగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కలిసి సీనియర్ సిటిజన్న భవనం గురించి విన్నవించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు డిసిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగస్వామిగౌడ్, శ్రీకృష్ణనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాదగిరి యాదవ్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, తిరుపతయ్య, యాదయ్య, శాంతమ్మ, నర్సింహయాదవ్, నర్సింగ్ యాదవ్, జంగయ్య యాదవ్, రవి, యాదయ్యగౌడ్, దోతిరాజు, ముత్యాలు, సత్యనారాయణ, సత్తయ్య, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్.టి. ఆర్. జయంతి సందర్భంగా పనామా చౌరస్తా వద్ద గల ఎన్.టి.ఆర్. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. చిత్రంలో చింతల రవికుమార్,కటికరెడ్డి అరవింద్ రెడ్డి,లగ్గోని శ్రీధర్ గౌడ్,అనిల్ చౌదరి,పి.వి.నరసింహారావు తదితరులు ఉన్నారు.(ప్రభాతవార్త, వనస్థలిపురం.).

ఎన్.టి.ఆర్.జయంతి సందర్భంగా వనస్థలిపురం పనామా చౌరస్తా వద్ద గల ఎన్. టి. ఆర్.విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎల్.బి.నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్దగోని రామ్మోహన్ గౌడ్

ఎన్.టి.ఆర్. జయంతి సందర్భంగా పనామా చౌరస్తాలో గల ఎన్.టి.ఆర్.విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి,హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు తదితరులు (ప్రభాతవార్త,వనస్థలిపురం)

ఎన్టీఆర్ లాంటి నేత ప్రపంచానికి తలమానికం

సతీష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కుషాయిగూడ, మే 28 ,ప్రభాతవార్త

ప్రజలలో రాజకీయ చైతన్యంతో పాటు సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చి మండలిక వ్యవస్థను చైతన్యపరిచిన మహా నాయకుడు దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు లాంటి నాయకుడు ప్రపంచానికే తలమానికమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నటసార్వభౌమ, నందమూరి తారక రామారావు నూటమూడవ జయంతిని పురస్కరించుకొని కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ జమ్మిగడ్డ చౌరస్తాలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు నీరుకొండ సతీష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంత్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకులు నేర్పుండ సతీష్ బాబు మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మువ్వ శ్రీనివాస్, దూడల సాంబమూర్తి గౌడ్ దూడల నిర్మల గౌడ్, రమేష్ సురేష్ రహీం చంద్రశేఖర్, నరసింహ చారి కుమారస్వామి, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎస్బి కాలనీ మీర్పేట్ లో కమ్మ సంఘం డాక్టర్ ఎస్ రావు నగర్ కాప్రా ఈసీఐఎల్ చర్లపల్లి చక్రిపురం కుషాయిగూడ ప్రాంతాల్లో సైతం ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రుద్ర గాని రామచంద్ర గౌడ్ చిన్న పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రానికి తాళం పెట్టిన ఎమ్మెల్యే

మీ సేవ ముందు ఆందోళన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి

ఎల్‌బినగర్, మే 28 ప్రభాతవార్త: చైతన్యపురి డివిజన్ వికాస్ నగర్ కాలనీలోని మీ సేవ భవనంలో పోలీస్ స్టేషన్, న్యూ దిల్‌సుఖ్‌నగర్ కాలనీ కమ్యూనిటిహాల్‌లో మీ సేవా కార్యాలయం కోసం ఉపయోగించేందుకు ఎంఎంసి పోలీసు అధికారులు ప్రయత్నిస్తున్నారని కాలనీవాసులు ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాలనీకి చేరుకుని సరూర్‌నగర్ డిసి శ్రీనివాస్‌ను పిలిపించి దిల్‌సుఖ్‌నగర్ కమ్యూనిటిహాల్‌ను ఎట్టి పరిస్థితిల్లోను మీ సేవ కార్యాలయానికి ఇవ్వబోమని స్పష్టం చేశారు. కాలనీవాసులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎల్‌బినగర్ జడ్‌సితో మాట్లాడారు. అనంతరం మీసేవ, వార్డు ఆఫీస్ వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే వాటికి తాళం వేశారు. మీ సేవ కమీషనర్ రవికిరణ్‌తో మాట్లాడి కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, న్యూ దిల్‌సుఖ్‌కాలనీవాసులు సుష్మిత, రోజ, పద్మిని, భవాని నగర్ కాలనీ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, వికాస్‌నగర్ కాలనీ అధ్యక్షుడు వెంకటేష్, శోభారాణి, పవన్, సంతోష్, తులసి కృష్ణ, గట్టు శ్రీను, రమణారెడ్డి, జలంధర్, కిరణ్, నరేష్, శ్రీధర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అల్మాస్‌గూడ చెరువుల సుందరీకరణలో బిఆర్ఎస్ అవినీతి ఉంది: కాంగ్రెస్

సమావేశంలో ఆరోపిస్తున్న బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి

సరూర్‌నగర్, మే 28 ప్రభాతవార్త: అల్మాస్‌గూడ చెరువుల సుందరీకరణ పనుల వెనుక బిఆర్ఎస్ నేతల అవినీతి, కమీషన్ల భాగోతం ఉందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, నవారు మల్లారెడ్డిలు మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెరువుల సుందరీకరణపై డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అనుచరులే ఆమె చుట్టూ తిరిగి కాంట్రాక్ట్‌లు పొంది జేబులు నింపుకున్నారని వారు ఆరోపించారు. చెరువుల సుందరీకరణ పనుల్లో అవినీతి చేశారనీ భవన నిర్మాణ వ్యర్థాలను చెరువు చుట్టూ పోసి లక్షలాది బిల్లులు డ్రా చేసుకున్నారని వారు పేర్కొన్నారు. పోచమ్మకుంటకు గ్రిల్స్ పనులు చేస్తూ మధ్యలో 11 కెవి విద్యుత్ లైన్లు ఉన్నాయనో.. అవుట్ లెట్ ఉందనో సాకులు చెప్పి పనులు మధ్యలో వదిలేశారని వారు తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు పనులు పూర్తి చేయకుండా వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని లబ్దిపొందాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలకు చిత్తశుద్ధి ఉంటే జరిగిన అభివృద్ధిని మీడియా ద్వారా ప్రజలకు వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామిడి శ్రీనివాస్‌రెడ్డి, దిండు శ్రీనివాస్‌గౌడ్, బోయపల్లి వెంకట్‌రెడ్డి, ఎదుళ్ళ ప్రతాప్‌రెడ్డి, సత్యనారాయణరావు పాల్గొన్నారు.

టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు

మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి సన్మానించిన క్యారగారి శ్రీధర్

సరూర్‌నగర్, మే 28 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమితులైన క్యారగారి శ్రీధర్ టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కెఎల్ఆర్‌ను ముందుగా కలిసి ఆయనను సన్మానించి కృతజ్ఞులు తెలిపారు. అనంతరం మహేష్‌గౌడ్‌ను కెఎల్ఆర్ సమక్షంలో కలిసిన శ్రీధర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ నగరిగారి ప్రీతం, ఎంఎంసి వైస్ ఛైర్మన్ మైత్రి ఆనంద్, కాంగ్రెస్ నాయకుడు మదారి భాస్కర్‌లు పాల్గొన్నారు.